




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
మే 5, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# నమో నమామి.. విజయ్ సునామి!

## బెంగాల్‌లో తృణముల్‌ను చిత్తుచేసిన బీజేపీ.. తమిళనాడులో విజయ్ ప్రభంజనం



## బెంగాల్‌లో సువర్ణాధ్యాయం మొదలు

సంప్రదాయ బెంగాలీ దోతీ కుర్తాలో అభివాదం చేస్తున్న ప్రధాని మోదీ. చిత్రంలో నితిన్ నబిన్

- గంగామాత ఆశీస్సులతో చరిత్రాత్మక విజయం
- ఢిల్లీలో బీజేపీ కార్యాలయంలో విజయోత్సవ సభలో ప్రధాని మోదీ
- అస్సాంలో హాట్రిక్‌పై హర్షం.. పుదుచ్చేరిలో ఎన్డీఏను విశ్వసించారని కితాబు
- పశ్చిమాసియా సంక్షోభాన్ని భారత్ సమర్థంగా ఎదుర్కొంటోందని వెల్లడి
- అంగ్.. బంగ్.. కలింగ్‌లను కలిపి భారత్ వృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టీకరణ
- కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకేలు మహిళల ఆగ్రహాన్ని రుచి చూశాయని చురకలు

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో దశాబ్దాల నిరీక్షణ తర్వాత సువర్ణాధ్యాయం మొదలైందని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. హింస, భయం, బుజ్జగింపు రాజకీయాలకు స్వస్తి పలికి బెంగాల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతోపాటు పలు రాష్ట్రాల ఉప ఎన్నికల్లో ఎన్డీఏ సాధించిన చరిత్రాత్మక విజయాలను

(మిగతా 2వ పేజీలో)



- ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో సంచలనాలు నమోదు
- ద్రవిడ నేలపై ఎగ్జిట్‌పోల్ అంచనాలు తలకిందులు
- తొలి ఎన్నికల్లోనే 'జననాయగన్' జయకేతనం
- 107 సీట్లతో అతిపెద్ద పార్టీగా టీవీకే అవతరణ
- సిట్టింగ్‌స్థానం కొళత్తూర్‌లో స్టాలిన్‌కు ఎదురుదెబ్బ
- వెస్ట్ బెంగాల్‌లో తొలిసారి పాగా వేసిన బీజేపీ
- భవానీపూర్ స్థానంలో మమతకు పరాజయం
- కేరళలో లెఫ్ట్‌కు షాక్.. యూడీఎఫ్‌కు పగ్గాలు
- అస్సాంలో కమలం.. పుదుచ్చేరిలో ఎన్నార్ కాంగ్రెస్
- శిష్యుడి చేతిలో రెండోసారి పరాజయం
- 35 ఏండ్లలో తొలిసారి ఓటమిపాలు

అంచనాలకు ఏమాత్రం అందని విజయం..! ఒంటరి పోరులో 'దళపతి' విజయ విహారం..! పెరంబూర్, తిరుచిరాపల్లి (ట్రిచీ) ఈస్ట్ రెండు చోట్లా 'విజిల్'మోత! చరిత్ర సృష్టించిన మరో ఎంజీఆర్‌గా విజయ్.. రెండేళ్లలోనే బలమైన రెండు ద్రవిడ పార్టీలను మట్టి కరిపించారు.. పోటీ చేసిన తొలి ఎన్నికల్లోనే గురి తప్పకుండా లక్ష్యాన్ని ఛేదించారు.. తమిళనాట సరికొత్త చరిత్ర సృష్టించారు.. అధికార పీఠానికి అడుగు దూరంలో నిలిచారు. తమిళనాడు శాసనసభ ఎన్నికల ఫలితాల్లో దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభంజనం సృష్టించింది. దశాబ్దాలుగా రాజకీయాలను శాసిస్తూ వచ్చిన ద్రవిడ పార్టీల కోటలను బద్దలు కొట్టి అతి పెద్ద పార్టీగా టీవీకే అవతరించింది. అధికార పీఠానికి మరొక్క అడుగు దూరంలో నిలిచింది. టీవీకే 107 స్థానాలలో విజయం వైపుగా దూసుకెళ్లి ద్రవిడ పార్టీల శకానికి ముగింపు పలికింది.



హైదరాబాద్: నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి గత నెలలో జరిగిన ఎన్నికల ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ తమిళనాడులో అతిపెద్ద పార్టీగా అవతరించింది. మొత్తం 234 స్థానాల్లో 107 సీట్లను గెలుచుకొని విజయ ఢంకా మోగించింది. అధికార డీఎంకే కూటమి

(మిగతా 2వ పేజీలో)



## కేరళలో ఎల్డీఎఫ్ కూటమి దారుణ ఓటమి... సీఎం పదవికి విజయన్ రాజీనామా

- పదేళ్ల పాటు కొనసాగిన విజయన్ పాలనకు ముగింపు
- ఎల్డీఎఫ్‌కు కేవలం 35 సీట్లు, యూడీఎఫ్ 102
- విజయన్ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని ఊహాగానాలు



## తొలి ఎన్నికల్లోనే చరిత్ర సృష్టించిన టీవీకే..

- జగన్, కేసీఆర్ రికార్డులను అధిగమించిన విజయ్!
- మొత్తం 108 స్థానాలు గెలుచుకుని మేజిక్ ఫిగర్‌కు 10 సీట్ల దూరంలో నిలిచిన టీవీకే
- ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ భారీ విజయం నమోదు చేసిన వైనం

## అసోంలో బీజేపీ హ్యాట్రిక్

- హిమంత బిశ్వ శర్మ ఘన విజయం
- 89 వేలకు పైగా మెజార్టీతో గెలుపొందిన సీఎం హిమంత





## బెంగాల్‌లో విజయం సాధించాం.. తదుపరి లక్ష్యం తెలంగాణ: రాష్ట్ర బీజేపీ

- తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ జెండా ఎగురుతుందని ధీమా
- రాష్ట్ర పురోగతి డబుల్ ఇంజిన్ సర్కార్‌తో సాధ్యమని వ్యాఖ్య
- కాంగ్రెస్, ఇండియా కూటమి పార్టీలకు ప్రజలు గుణపాఠం చెబుతున్నారన్న బీజేపీ

హైదరాబాద్: పశ్చిమ బెంగాల్‌లో విజయం సాధించామని, అసోంను తిరిగి నిలబెట్టుకున్నామని, ఇక తమ తదుపరి లక్ష్యం తెలంగాణ అని రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రకటించారు. రెండు రాష్ట్రాల్లో

(మిగతా 2వ పేజీలో)

## విద్యుత్తు వ్యవహారాలపై సీబీఐ దర్యాప్తుకు కేబినెట్ ఆమోదం

- భద్రాద్రి, యాదాద్రి ప్రాజెక్టులపైనా విచారణకు సిద్ధం.. గత ప్రభుత్వ నిర్ణయాలపై లోతైన దర్యాప్తు కోరనున్న రాష్ట్రం
- ఈ నెల 26లోపు భూముల మార్కెట్ విలువల సవరణ.. ముందస్తు దరఖాస్తుదారులకు పాత రేట్లతోనే అవకాశం
- అకాల వర్షాల నష్టంపై రైతులకు ప్రభుత్వ భరోసా.. ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి
- సౌర విద్యుత్ ప్రాజెక్టులు, ఓటీఎస్ ప్రతిపాదనలకు గ్రీన్‌సిగ్నల్.. విద్యుత్తు అంశంపైనా కేంద్రంపై ఒత్తిడి వ్యూహం



హైదరాబాద్: గత ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్తు కొనుగోళ్లు, భద్రాద్రి మరియు యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల అమలులో చోటుచేసుకున్నట్లు భావిస్తున్న అక్రమాలపై సీబీఐ దర్యాప్తు కోరాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఈ అంశాలపై విచారణ జరిపిన జస్టిస్ మదన్ బి. లోకూర్ కమిషన్ నివేదికను కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని కేబినెట్ తీర్మానించింది. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో

(మిగతా 2వ పేజీలో)



## కేరళలో కాంగ్రెస్ గెలుపు.. తాను చేసిన ప్రచారాన్ని గుర్తుచేసుకుంటూ రేవంత్ ట్వీట్

- తన ప్రచారం సందర్భంగా ప్రజలు ఎంతో అభిమానం చూపించారన్న రేవంత్ రెడ్డి
- తెలంగాణ, కేరళలు ప్రగతిశీల విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి కలిగిన రాష్ట్రాలని వ్యాఖ్య
- కాంగ్రెస్‌ను గెలిపించుకోవడం ద్వారా అద్భుతమైన భవిష్యత్తుకు నాంది పలికారన్న సీఎం

# రాష్ట్ర సగర సంఘం మీడియా సెల్ కన్వీనర్ శ్రీరామ్ లావణ్యసగర దంపతులకు వీర పట్నంలో ఘన సన్మానం

వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర సగర సంఘం సోషల్ మీడియా కన్వీనర్ శ్రీరామ్ లావణ్య సగర దంపతులు ఇబ్రహీంపట్నం విచ్చేసిన సందర్భంగా ఇబ్రహీంపట్నం సగర సంఘం అధ్యక్షులు సూరంపల్లి వంశీకృష్ణ సాగర్,చింతల నరసింహసాగర్, సూధం శ్రీనివాస్ సాగర్, ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ సూరమోని సత్యనారాయణ సాగర్ తదితరులు శ్రీరామ్ లావణ్య సగర దంపతులను ఘనంగా సన్మానించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీరామ లావణ్య సాగర రాష్ట్ర స్థాయిలో సగర సంఘం ఏర్పాటు చేసిన ప్రతి కార్యక్రమాన్ని సోషల్ మీడియా ద్వారా సగర గ్రూపులకు తెలియపరుస్తూ సగరులో చైతన్యం తీసుకువచ్చిన వ్యక్తి అని అన్నారు. రాష్ట్రానికి దూరంగా మహారాష్ట్ర ప్రాంతంలో ఉంటూ తెలంగాణ సగరుల ఐక్యతకు వారు చేస్తున్న కృషి గొప్పదని తెలిపారు తెలంగాణ సగర సంఘం ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలకు తాను హాజరవుతుందని వారిని కొని యాడారు ఇబ్రహీంపట్నం సగర సంఘం నాయకులు



# రాయికల్ లో బీజేపీ విజయోత్సవ సంబరాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 4

మొన్న జరిగినటువంటి 5 రాష్ట్రాల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాలలో అఖండ విజయాన్ని అందుకొని పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రంలో అత్యధిక సీట్లు కైవసం చేసుకున్న సందర్భంగా తమిళనాడు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం హంగ్ ప్రభుత్వం ద్వారా భారతీయ జనతా పార్టీ కీలకంగా వ్యవహరించనున్న సందర్భంగా రాయికల్ మండల కేంద్రంలో పట్టణంలోని స్థానిక గాంధీ విగ్రహం నుండి రాయికల్ పాత బస్టాండ్ లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు స్వీట్లను పంచి టపాసులతో విజయోత్సవ సంబరాలు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు ఆకుల మహేష్, కురుమ మల్లారెడ్డి లు మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికలలో భాగంగా మూడు రాష్ట్రాల్లో విజయకేతనం ఎగరవేసి తమిళనాడులో కూడా కింగ్ మేకర్ గా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉండబోతుందని ఇట్టి విజయాల పరంపరలో రానున్న రోజులలో తెలంగాణలో కూడా కచ్చితంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వంలోకి రాబోతుందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఓటు శాతం పెరిగిందని ప్రజలు పూర్తి మద్దతును ఇచ్చి వచ్చే ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి అధికారం అందిస్తారని అన్నారు...... ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కల్లెడ చిన్న ధర్మపురి, ప్రధాన కార్యదర్శిలు ఏనుగు రవీందర్ రెడ్డి, కూనరపు భూమేశ్, బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు సంకోజీ మహేష్, వట్టిమల్ల శ్రీను, కడార్ల శ్రీనివాస్, సింగని సతీష్, ఆల్లె నర్సయ్య, పి హెచ్ సి



చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి, ఎస్టీ మోర్చ జిల్లా నాయకులు తిరుపతి నాయక్, నాయకులు సతీష్ సామల, శ్రీగద్దె సుమన్, వినోద్, వాసం నర్సయ్య, ఆర్మూరి రెడ్డి, రమేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## శేరిలింగంపల్లి మండల తహశీల్దార్ కి ఖానామెట్ చెరువు కబ్జా పై సిపిఐ నేతల ఫిర్యాదు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :




శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 7లో గల 6.05 ఎకరాల చెరువు స్థలాన్ని కూకట్ పల్లి సర్వే నెంబర్ల పేరుతో కబ్జా చేసి సెల్లార్ తొవ్వుతున్న ఎస్వీఎన్ కన్స్ట్రక్షన్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ నాయకులు శేరిలింగంపల్లి తహసీల్దార్ కి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ ఈదులకుంట చెరువు కనుమరుగవుతుంది. ఇంకో నాలుగు ఐదు రోజులు ఆగితే చెరువు స్థలములో బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తాయి. ఇప్పటికే చెరువును ఎస్వీఎన్ అనే రియల్ ఎస్టేట్ సంస్థ ఆధీనంలోకి తీసుకొని, ఈదులకుంట చెరువు స్థలంలో షరవేగంగా సెల్లార్ తవ్వేస్తున్నారు. అందులో నిర్మాణాలు చేసేందుకు సన్నదమవుతున్నారు. గతంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈ చెరువును సందర్శించి ఇది ఈదులకుంట చెరువేనని డిక్లేర్ చేశారు. ఖానామెట్ సర్వేనెంబర్ 7లో ఉన్న 6 ఎకరాల 5 గుంటలు ఇది ప్రభుత్వ భూమి అని ఈదులకుంట చెరువుగ పేర్కొటు రెవెన్యూ అధికారులు రాతపూర్వకంగా వివరాలు ఇచ్చారు. హైడ్రా ఏర్పాటు తర్వాత మరోసారి కబ్జా నుండి కాపాడాలంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు ప్రజలు. దీనిపై స్పందించిన కమిషనర్ ఈదులకుంట చెరువును మూడు సార్లు స్వయంగా సందర్శించి రెవెన్యూ, ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులు చెరువు వద్దకే పిలిపించి హద్దులను నిర్ణయించాలని ఆదేశించారు. అప్పటికి చెరువు చుట్టూ ఉన్న ఫెన్సింగ్ ను పరిశీలించిన ఆయన తక్షణ చర్యలు చేపట్టాలని



ఆదేశించారు. కానీ ఇప్పుడు పెద్ద పెద్ద జెసిబిలతో సెల్లార్ కొడుతూ చెరువును కనుమరుగు చేశారు. చెరువులు కాపాడాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు టి రామ కృష్ణ, శేరిలింగంపల్లి మండల కార్యదర్శి కె చందు యాదవ్, కె వెంకట స్వామి, కె కాశీ, బి నారాయణ, జెట్టి శ్రీనివాస్, రఘు లు తహసీల్దార్ కు విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్తు వ్యవహారాలపై సీబీఐ దర్యాప్తుకు కేబినెట్ ఆమోదం

పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో కలిసి వివరాలు వెల్లడించారు. విద్యుత్తు కొనుగోళ్లు, థర్మల్ ప్రాజెక్టుల నిర్మాణాల్లో జరిగిన అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం గతంలో విచారణ కమిషన్‌ను నియమించిందని మంత్రి తెలిపారు. తొలుత జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి నేతృత్వంలో ఏర్పాటైన కమిషన్, అనంతరం జస్టిస్ మదన్ బి.లోకూర్ ఆధ్వర్యంలో నివేదిక సమర్పించిందన్నారు. అడ్వొకేట్ జనరల్ అభిప్రాయాలను పరిశీలించిన తర్వాత, ఇందులో అంతర్రాష్ట్ర వ్యవహారాలు మరియు కేంద్ర సంస్థల పాత్ర ఉన్నందున సీబీఐ దర్యాప్తు అవసరమని ప్రభుత్వం భావించినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువలను సవరించాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. 2022 తర్వాత పరిస్థితుల్లో వచ్చిన మార్పులను పరిగణనలోకి తీసుకుని, జిల్లాల వారీగా సమగ్ర అధ్యయనం చేసి కొత్త ధరలను ఈ నెల 26 నుంచి అమల్లోకి తీసుకురానున్నారు. అయితే, హిల్ట్ పాలసీ కింద దరఖాస్తు చేసుకునే వారికి ప్రభుత్వం ప్రత్యేక వెసులుబాటు కల్పించింది. కొత్త ధరలు అమలులోకి రాకముందే 10 శాతం చెల్లించి దరఖాస్తు చేస్తే, పాత రేట్ల ప్రకారమే లావాదేవీలు పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మిగతా మొత్తం 90 రోజుల్లో చెల్లించాల్సి ఉంటుంది. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కేబినెట్ నిర్ణయించింది. బాధిత రైతుల వివరాలను సేకరించి, సహాయ చర్యలు వేగవంతం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులకు ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. వరి, మక్కజొన్న కొనుగోళ్లలో ప్రభుత్వం వెనుకడుగు వేయబోదని స్పష్టం చేశారు. నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రంలోని అన్ని




ఐటీఐలు, అడ్వాన్స్ట్ ట్రైనింగ్ సెంటర్లు, పాలిటెక్నిక్ కళాశాలలు, టీ–శాట్‌ను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలని నిర్ణయించారు. అదేవిధంగా 33/11 కేవీ సబ్‌స్టేషన్ల వద్ద సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రయోగాత్మకంగా పలు జిల్లాల్లో 20 మెగావాట్ల సామర్థ్యంతో ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలపై పెండింగ్‌లో ఉన్న పన్ను బకాయిల వసూళ్లకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అమలు చేయాలని నిర్ణయించారు. జరిమానాలు, వడ్డీలు మాఫీ చేస్తే భారీగా ఆదాయం వచ్చే అవకాశముందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఖమ్మం జిల్లా కామేపల్లి వద్ద బుగ్గవాగు ఎడమ వరద కాలువ నిర్మాణానికి కూడా కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

మొయినాబాద్‌లో ఆధునిక కూరగాయల మార్కెట్ నిర్మాణం కోసం 42 ఎకరాల భూమి కేటాయింపునకు ఆమోదం తెలిపింది. కేబినెట్ సమావేశం అనంతరం రాజకీయ అంశాలపైనా చర్చ జరిగినట్లు సమాచారం. కాళేశ్వరం వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు విషయంలో జాప్యం జరుగుతోందని, విద్యుత్తు ప్రాజెక్టుల అంశాన్ని కూడా కలిపి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని ముఖ్యమంత్రి సూచించినట్లు తెలిసింది.

## కేరళలో కాంగ్రెస్ గెలుపు.. తాను చేసిన ప్రచారాన్ని గుర్తుచేసుకుంటూ రేవంత్ ట్వీట్

కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ‘ఎక్స్’ వేదికగా పోస్టు చేశారు. తాను కేరళలో ప్రచారం చేసిన ఫొటోలను కూడా పంచుకున్నారు. కేరళలో యూడీఎఫ్ కూటమి అసాధారణ, స్ఫూర్తిదాయకమైన విజయం సాధించిందని పేర్కొన్నారు. ఇందుకు కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. చారిత్రాత్మక విజయానికి ప్రధాన కారకులు అంటూ రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, వేణుగోపాల్, దీపాదాస్ మున్షీలకు కూడా అభినందనలు తెలిపారు. తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నప్పుడు ఎంతోమంది యూడీఎఫ్ మద్దతుదారులు, కేరళ ప్రజలు తనపై ఎంతో అభిమానం చూపించారని గుర్తు చేసుకుని రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ, కేరళ రాష్ట్రాలలో ప్రగతిశీల విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి అధికంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ రెండు రాష్ట్రాలు కూడా అభివృద్ధిని విశ్వసిస్తాయని పేర్కొన్నారు. ఈ రెండు రాష్ట్రాలు కూడా దశాబ్ద కాలం పాటు అన్యాయాన్ని ఎదుర్కొని, కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం ద్వారా అద్భుతమైన భవిష్యత్తుకు నాంది పలికాయని అన్నారు. కేరళలో కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయం సాధించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రగతిశీల పాలన, ప్రజాస్వామ్య విలువలపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ఈ తీర్పు ప్రతిబింబిస్తుందని వ్యాఖ్యానించారు. యూడీఎఫ్‌ను కేరళ ప్రజలు ఆదరించడం ఆనందంగా ఉందని తెలంగాణ రాష్ట్ర మంత్రి అజారుద్దీన్ అన్నారు. ప్రజలు చాలా స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు.

### విజయ్ సునామి!

74 స్థానాలకు పరిమితమయ్యింది. పోటీచేసిన రెండు స్థానాల్లో విజయ్ విజయం సాధించగా.. కొళత్తూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన తమిళనాడు సీఎం స్టాలిన్ పరాజయం పాలయ్యారు. ఇక, దేశవ్యాప్తంగా ఎంతో ఉత్కంఠకు గురిచేసిన పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ కంచుకోటలో బీజేపీ కూటమి తొలిసారిగా పాగా వేసింది. మొత్తం 294 సీట్లలో 208 స్థానాలను గెలుచుకొని అధికారాన్ని చేజిక్కించుకొన్నది. భవానీపూర్ నుంచి పోటీ చేసిన మమత.. బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి చేతిలో 15 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. కేరళలో లెఫ్ట్ కూటమికి కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ గండి కొట్టింది. 140 అసెంబ్లీ స్థానాలు ఉన్న కేరళలో.. యూడీఎఫ్ కూటమి 89 స్థానాల్లో గెలుపొందగా, ఎల్డీఎఫ్ కూటమి 35 స్థానాలకే పరిమితమయ్యింది. అస్సాం లో బీజేపీ ఘన విజయం సాధించింది. 126 స్థానాల్లో బీజేపీ కూటమి 102 సీట్లు గెలుపొందగా, కాంగ్రెస్ కూటమి 21 స్థానాలకు పరిమితమయ్యింది. కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో ఎన్నార్ కాంగ్రెస్ కూటమి మ్యాజిక్ మార్కును దాటింది.

### బెంగాల్‌లో విజయం సాధించాం.. తదుపరి లక్ష్యం తెలంగాణ: రాష్ట్ర బీజేపీ

బీజేపీ విజయం దిశగా దూసుకెళ్లటంతో హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో నాయకులు సంబరాలు చేసుకున్నారు. టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ జెండా ఎగురుతుందని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారని అన్నారు. ప్రజలు మార్పు కోసం చూస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. బీజేపీ ఒక రాష్ట్రం తర్వాత మరో రాష్ట్రాన్ని కైవసం చేసుకుంటోందని, ఈ నేపథ్యంలో తెలంగాణలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీజేపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర పురోగతి కోరుకుంటున్న ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే సాధ్యమని భావిస్తున్నారని అన్నారు. బెంగాల్‌లో బీజేపీ చారిత్రాత్మక విజయం సాధించిందని, తమ పార్టీని ఆదరించినందుకు ఆ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో తదుపరి ఎన్నికల్లో బీజేపీ గెలుపు తథ్యమని అన్నారు. దేశంలో బీజేపీ ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా, ఆ రాష్ట్ర ప్రజలు తిరిగి తమనే గెలిపిస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య విలువలతో కూడిన, అవినీతిరహిత, అభివృద్ధి పాలనకు ప్రజలు పట్టం కడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ సహా ఇండియా కూటమి పార్టీలను ప్రజలు ఓడించారని అన్నారు. తమిళనాడులో డీఎంకే కూటమికి కూడా ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. ఉత్తర, దక్షిణ భారతదేశం పేరిట రాజకీయాలు చేసే వారికి ప్రజలు సరైన సమాధానం చెప్పారని పేర్కొన్నారు. దేశ ప్రజలు కాంగ్రెస్, ఇండియా కూటమికి వ్యతిరేకంగా ఉన్నారని తాజా ఫలితాలను బట్టి తెలుస్తోందని తెలిపారు. మే 10వ తేదీన ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటన ఉందని రామచందర్ రావు గుర్తు చేశారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న సభకు రెండు లక్షలమంది హాజరవుతారని రాష్ట్ర నాయకులు భావిస్తున్నారు. ప్రధాని మోదీకి స్వాగతం పలికేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉండాలని కోరారు. ప్రధాని మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని వ్యాఖ్యానించారు.

### కేరళలో ఎల్డీఎఫ్ కూటమి దారుణ ఓటమి...

కేరళ రాజకీయాల్లో ఒక కీలక అధ్యాయానికి తెరపడింది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం నేతృత్వంలోని లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్) కూటమి ఎన్నడూ లేనంతటి ఘోర పరాజయం చవిచూడటంతో, ముఖ్యమంత్రి పినరయి విజయన్ తన పదవికి రాజీనామా చేశారు. సోమవారం రాత్రి ఆయన గవర్నర్ రాజేంద్ర వి. అర్లేకర్‌ను కలిసి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. కొత్త ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టే వరకు ఆపద్ధర్మ సీఎంగా కొనసాగాలని విజయన్‌ను గవర్నర్ కోరారు. తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ 102 స్థానాల్లో గెలవగా, అధికార ఎల్డీఎఫ్ కేవలం 35 సీట్లకే పరిమితమైంది. బీజేపీ మూడు స్థానాల్లో విజయం సాధించింది. ఈ రాజీనామాతో పదేళ్ల పాటు సాగిన పినరయి విజయన్ పాలన ముగిసింది. 2016 నుంచి వరుసగా రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి, రాష్ట్రంలో అత్యధిక కాలం సీఎంగా కొనసాగిన నేతగా ఆయన రికార్డు సృష్టించారు. 2021లో వరుసగా రెండోసారి గెలిచి, కేరళలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాల సరళిని బద్దలుకొట్టారు. అయితే, ఇంతటి చారిత్రక విజయాలతో పాలన సాగించిన విజయన్ శకం, అంతే చారిత్రాత్మక పరాజయంతో ముగియడం గమనార్హం. వరదలు, మహమ్మారి వంటి సంక్షోభాలను సమర్థంగా ఎదుర్కొన్నారని పేరు పొందినప్పటికీ, అవినీతి ఆరోపణలు, నిరంకుశ పాలనా శైలిపై ఆయన తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం పార్టీలో అంతర్మథనం మొదలైన నేపథ్యంలో, విజయన్ తదుపరి అడుగు ఏంటనే దానిపై చర్చ జరుగుతోంది. అసెంబ్లీలో ఆయన ప్రతిపక్ష నేత పాత్రను స్వీకరించవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. విజయన్ నిన్ననే తన సోషల్ మీడియా ఖాతాల్లో ‘ఛీఫ్ మినిస్టర్’ అనే హోదాను తొలగించడంతో, ఎల్డీఎఫ్ కూటమి ఓటమిని ఆయన ముందే అంచనా వేశారా అనే ఊహాగానాలు బయల్దేరాయి. ఇవాల్టి ఫలితాలతో ఆ ఊహాగానాలే నిజమయ్యాయి.

### అసోంలో హ్యాట్రిక్ కొట్టిన బీజేపీ

అసోం అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఘనవిజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేసింది. తన సొంత నియోజకవర్గమైన జలుక్‌బరి నుంచి హిమంత ఏకంగా 89,434 ఓట్ల మెజారిటీతో ప్రత్యర్థులను చిత్తు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి బిదిష నియోగ్‌కు కేవలం 37,717 ఓట్లు మాత్రమే రావడంతో హిమంత వ్యక్తిగత క్రేజ్ ఏంటో మరోసారి స్పష్టమైంది. హిమంతకు 1,27,151 ఓట్లు వచ్చాయి. బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారుల విషయంలో హిమంత అనుసరించిన కఠిన వైఖరి ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఆదివాసీ భూములను చొరబాటుదారుల నుండి విముక్తి కల్పించడం ఆయనకు అన్ని వర్గాల మద్దతు తెచ్చిపెట్టింది. చికెన్‌నెక్ కారిడార్‌పై బంగ్లాదేశ్ ప్రకటనలను సమర్థవంతంగా తిప్పికొట్టడం, వరద నివారణ చర్యలు చేపట్టడం వంటి అంశాలు ఆయనను ప్రజలకు మరింత దగ్గర చేశాయి. ఎన్ఆర్సీ అమలు, చొరబాట్లకు శాశ్వత అడ్డుకట్ట వేస్తామన్న బీజేపీ హామీ ఓటర్లలో నమ్మకాన్ని కలిగించింది.



## 9న హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవం
## రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఆహ్వానం
## వెయ్యి సంవత్సరాల పురాతన దేవాలయం

కీసర, వార్త మిర్రర్, మే 4 : రాంపల్లి దాయర గ్రామంలోని స్వయంభు హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని నిర్వాహకులు ఆదివారం ముఖ్యమంత్రి కలిసి ఆహ్వానించారు. సుమారు 1000 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఆలయ ప్రాశిస్త్యాన్ని ముఖ్యమంత్రి తెలియజేశారు. దేవాలయ పునర్ నిర్మాణానికి పూనుకున్న నిర్వాహకులను ముఖ్యమంత్రి అభినందించారు. ఆలయ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం తో పాటు దేవాలయానికి విచ్చేసే భక్తులకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ కందాడి హన్మంత్ రెడ్డి తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించే ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వాసవి మాత ఆలయ నిర్మాణానికి భూమి పూజ

కాప్రా,వార్త మిర్రర్,మే 4 : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని బోడుప్పల్ లో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవి ఆలయ నిర్మాణానికి ఆర్య వైశ్య మహా సభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్త ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతికి ప్రతి ఒక్క నాయకుడు కృషి చేయాలి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా రాణించాలని , ఎంపీ, ఎమ్మెల్యేలు గా పోటీ చేసేందుకు ఆయా పార్టీలు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అవకాశం ఉన్నచోట్లలో మన కుల దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాల నిర్మాణానికి పూనుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ సెక్రటరీ అర్తం లక్ష్మయ్య గుప్త , మహాసభ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు బెల్దే రమేష్ గుప్త , ప్రధాన కార్యదర్శి బచ్చు నాగేష్ కుమార్ గుప్త, ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కల్వకుర్తి కోర్టు ఇన్చార్జి జూనియర్ సివిల్ జడ్జిగా శ్రీనిధి నియామకం
### - శాలువాతో సన్మానించిన కల్వకుర్తి కోర్టు బార్ అసోసియేషన్,సభ్యులు

కల్వకుర్తి మే 4 వార్త మిర్రర్ ప్రతినిధి:- నాగర్ కర్నూల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనిధి కల్వకుర్తి జూనియర్ కోర్టు ఇంచార్జి జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం కల్వకుర్తి కోర్టు బార్ ఆసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జమీల్ అహ్మద్, ఉపాధ్యక్షుడు ఎం. నాగరాజు తో పాటు కార్యవర్గ సభ్యులు బార్ ఆసోసియేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్జి శ్రీనిధి మాట్లాడుతూ..కేసుల సత్వర పరిష్కారానికి న్యాయ వాదులు కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎస్.వి వెంకటరెడ్డి , ఏ.వెంకటేశ్వరరావు, జే.లక్ష్మినారాయణ, బి. అమరేందర్, ఎస్. భాస్కర్ రెడ్డి ,జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.




## గోకుల్ ప్లాట్స్ 80 ఫీట్ల రోడ్డుపై సమస్యలు.. ప్రజావాణిలో ఫిర్యాదు...

మాదాపూర్ వార్త మిర్రర్ : ఉమ్మడి మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్‌లో అధ్వాన్నంగా మారిన 80 ఫీట్ల రోడ్డుతో స్థానికులు పడుతున్న ఇబ్బందులను గమనించిన బీఆర్ఎస్ నాయకులు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రోడ్డుపై ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చాలని, ప్రమాదాల నివారణకు వెంటనే సెంట్రల్ డివైడర్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వినోద్ రెడ్డి, భరత్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మహేష్ గౌడ్, లక్ష్మణ్, నరేంద్ర రెడ్డి, అభి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఊర్కొండలో అంబరాన్ని తాకిన బీజేపీ విజయోత్సవం


కల్వకుర్తి, ఊర్కొండ మే 4 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలంలోని హనుమాన్ కమాన్ వద్ద బీజేపీ విజయోత్సవ సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు.ఈ సందర్భంగా కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ, కేకులు కట్ చేసి పరస్పరం తినిపించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. “భారత్ మాతా కి జై”, “వందే మాతరం”, “బీజేపీ జిందాబాద్” వంటి నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. సంబరాలు అంబరాన్ని తాకేలా ఉత్సాహంగా సాగాయి. కార్యక్రమం మొత్తం ఆనందోత్సాహాల నడుమ కొనసాగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా బీజేపీకి రోజురోజుకు ప్రజల మద్దతు పెరుగుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు విశ్వాసం ఉంచుతున్నారని చెప్పారు. పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి, అస్సాం వంటి రాష్ట్రాల్లో పార్టీ ఘన విజయ0 సాధించడం తో పార్టీ కార్యకర్తలలో నాయకులలో నూతన ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి అన్నారు.అలాగే,



తెలంగాణ రాష్ట్రంలో కూడా రాబోయే రోజుల్లో బీజేపీ బలంగా ఎదిగి అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పరిషరామ్, ఊర్కొండ పేట ఉప సర్పంచ్ శ్రీనివాసులు, కొమ్ము శీను, సందీప్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో 72 ఫిర్యాదులు నమోదు.....

### అత్యధికంగా టౌన్ ప్లానింగ్ విభాగమే 41 ఫిర్యాదులు.....





మాదాపూర్ వార్త మిర్రర్ : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి పౌరుల నుంచి విశేష స్పందన లభించగా మొత్తం 72 ఫిర్యాదులు నమోదయ్యాయి. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించినవి అత్యధికంగా 41 ఉండగా, ఇంజినీరింగ్ 14, అర్బన్ బయోడైవర్సిటీ 5, స్పోర్ట్స్ 3, శానిటేషన్ 2, రెవెన్యూ (ప్రాపర్టీ ట్యాక్స్) 2, ఎలక్ట్రికల్ 1, అడ్వర్టైజ్‌మెంట్ 1, హౌసింగ్ 1, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ 1, ఎస్టేట్స్ 1 ఫిర్యాదులు వచ్చాయి. కమిషనర్ సంబంధిత విభాగాధిపతులతో కలిసి ప్రతి ఫిర్యాదును సమీక్షించి, క్షేత్రస్థాయి పరిశీలన చేసి నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ ఫిర్యాదులు అధికంగా ఉండటంతో వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రతి ఫిర్యాదును ప్రత్యేక ట్రాకింగ్ ఐడి ద్వారా పర్యవేక్షిస్తూ పారదర్శకంగా పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

# ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన సర్పంచ్ లు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 4 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని దావన్ పల్లి వయా భూపతి పూర్, కిష్టంపేట బస్సు సౌకర్యం లేక కట్క పూర్, తాట్లవాయి కైరిగూడెం వస్తాపూర్ లింగాపూర్ ధర్మాజిపేట్ ఆల్యానాయక్ తండా, కిష్టంపేట గ్రామ ప్రజల ఇబ్బందిని స్థానిక జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా ఆ గ్రామాల సర్పంచ్ లతో డిపో కు వెళ్లి మేనేజర్ ను కలిసి తక్షణమే బస్సు వేయించి చివరి గ్రామం వరకు బస్సు వచ్చేలా చేసిన ప్రజలకు అందుబాటులో ఆర్టీసీని తీసుకొచ్చిన ఎం ఎల్ ఏ సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ప్రజల వెంట ఉండి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించే గొప్ప నాయకుడు ఎమ్మెల్యే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మాలవత్ ప్రసాద్, గంగారెడ్డి, ఆకుల మల్లయ్య, సంతోష్ నాయక్, కాయితి సంజీవ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం....





శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :చలివేంద్రం ప్రారంభం అనేది సేవాభావాన్ని ప్రతిబింబించే గొప్ప కార్యక్రమం అని డీసీసీ అధ్యక్షులు చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి అన్నారు.వేసవికాలంలో దాహంతో బాధపడుతున్న ప్రజలకు చల్లని త్రాగునీరు అందించడం నిజమైన మానవత్వానికి ఉదాహరణ అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ మెయిన్ రోడు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీసీసీ అధ్యక్షులు చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి, ఓబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు శ్రామిక శక్తి అవార్డు గ్రహీత నల్ల సంజీవ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, నాయకులు ప్రభాకర్ రెడ్డి, వీరేందర్ గౌడ్ మరియు ఇతర నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: ఈ వేడి కాలంలో ప్రజలకు చల్లని త్రాగునీరు అందించడం ఒక గొప్ప సేవ.నీరు జీవం’ అని మనం చెప్పుకుంటాం.ఆ జీవాన్ని కాపాడటానికి మనం చేస్తున్న ఈ చిన్న ప్రయత్నం ఎంతో విలువైనదని అన్నారు..ఈ చలివేంద్రం ద్వారా ప్రతి ఒక్కరికీ ఉచితంగా శుద్ధమైన నీరు అందించడం ద్వారా సమాజానికి సేవ చేయడం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు..ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షులు మోహనరెడ్డి, నాయకులు రాంచందర్ యాదవ్, ఇలియాస్ షరీఫ్, రాంప్రభు, రాంచందర్ గౌడ్, రవి కుమార్, వెంకట్ రెడ్డి, కట్ల శేఖర్ రెడ్డి, వెంకన్న, శ్రీహరి గౌడ్, కృష్ణ, నరేందర్ ముదిరాజ్, శేఖర్, బ్లాక్ అధ్యక్షులు శ్రీదేవి, సంగీత గౌడ్, శాంత తదితరులు పాల్గొన్నారు..



## శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవిల కళ్యాణ మహోత్సవమేలో పాల్గొన్ సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :మే 04:-మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో అంగరంగ వైభవంగా జరిగిన లిశ్రీశ్రీశ్రీ అఖిలాండ కోటి బ్రహ్మండ నాయకుడైన శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవిల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ యువ నాయకులు పట్లోళ్ల కౌశిక్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు పి సబితా ఇంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ నాగారం సర్పంచ్ బండారు లింగం ముదిరాజ్ , దిల్వర్ గూడ సర్పంచ్ శత్రు నాయక్ ఉప సర్పంచ్ జోరల రమేష్ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్ , పోతర్ల అంబయ్య యాదవ్ స్వర్ణగంటి ఆనందం, మంత్రి రాజేష్ మాజి కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ పోల్కం బాలయ్య , గ్రామ శాఖ అధ్యక్షుడు కటికల మహేందర్ వార్డు సభ్యులు స్వర్ణగంటి సంజీవ ఆకుల వీరబాబు , సున్నం కృష్ణ ఆవులకాడి శ్రీశైలం , మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు దుద్దు కృష్ణ యాదవ్ ,దండు పెంటయ్య , కటికల పరమేష్ , పోల్కం కిష్టయ్య భరత్ పాల్గొన్నారు..




## అందేల శ్రీరాములు యాదవ్ జన్మదినం సందర్భంగా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :

మే 04:- మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్ జన్మదినం సందర్భంగా సోమవారం బీజేపీ నాయకులు వంటేరు నర్సింహ్మా రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడ 59, డివిజన్ అంబేద్కర్ నగర్ కాలనీ లో పోచమ్మ గుడి దగ్గర చవాన్ హాస్పిటల్ బాలాపూర్ వారి సహకారంతో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు పారిశుద్ధ కార్మికులకు పేద ప్రజలకు బిపి,షుగర్, కొలెస్ట్రాల్ , డెంటల్ చెక్ అప్ డాక్టర్ ఉదయ్ చావహన్ సర్జికల్ ఆంకాలజిస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ తో సంప్రదించి సలహాలు తీసుకున్న 300 మంది పేద ప్రజలకు అనంతరం వచ్చిన వారికీ బీజేపీ నాయకులు జజాల మల్లారెడ్డి అల్పాహారం రాగి అంబలి అందివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గాజుల మధు ,మాజీ కార్పొరేటర్ గౌరీ శంకర్ , నాయకులు ఆంజనేయులు , నాగేశ్వర్ రావు , ప్రేమ్ చెంద్ర రెడ్డి , వెంకట్ రెడ్డి , శ్రవణ్ కుమార్ రెడ్డి , పని చంద్ర కిరణ్ , బీజేవైఎం నాయకులు జెడి పవన్, కరణ్ కుమార్, సిద్దు మహిళా నాయకులు సునీత నాగశ్రీ , సునంద చవాన్ హాస్పిటల్ మార్కెటింగ్ ఇంచార్జ్ ఎ వి రావు వారి టీం తదితరులు పాల్గొన్నారు



# చర్మమా.. క్షేమమా!

చలికాలం చర్మానికి గడ్డుకాలమే. వాతావరణంలో తేమశాతం తగ్గిపోవడంతో రకరకాల సమస్యలు వస్తాయి. అయితే, కొన్ని అపోహల వల్ల చాలామంది చర్మ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. వాటిని దూరం చేసుకుంటే చలికాలాన్ని గట్టెక్కినట్టే.

**ఈ కాలంలో సన్‌స్క్రీన్ లోషన్ అవసరం లేదు.**

పొరపాటు! అతినీలలోహిత కిరణాలు ఏడాది పొడవునా మన చర్మం మీద ప్రభావం చూపిస్తాయి. ఈ సీజన్‌లో ఆ తీవ్రత మరింత ఎక్కువ. కాబట్టి సున్నితమైన చర్మం ఉన్నవారు, బయటికి వెళ్లే టప్పుడు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవడం తప్పనిసరి!

**మన చర్మానికి వేడి నీటి స్నానం ఎంతో మేలు చేస్తుంది.**

తప్పు! వేడివేడి నీళ్లు చర్మం మీదున్న ఆ కాస్త తేమనూ హరిస్తాయి. కాబట్టి చలి కాలంలో, మరీ ముఖ్యంగా పొడిబారిపోయే చర్మం ఉన్నవారు గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే మంచిది. ఆపై మాయిశ్చరైజర్ రాయడం వల్ల తేమ నిలిచి ఉంటుంది.

**తగినన్ని నీళ్లు తాగితే చర్మం పొడిబారదు.**

కాదు! శీతకాలంలో దాహం వేయక పోయినా, తగినన్ని నీళ్లు తాగడం మంచిదే. కానీ నేరుగా చర్మాన్ని తాకే పొడిగాలులు, హీటర్ల నుంచి వచ్చే వేడి.. చర్మాన్ని పొడిబారుస్తాయి. ఈ సమయంలో మంచి మాయిశ్చరైజర్ చాలా అవసరం.

**పెట్రోలియం జెల్లీని మించిన మాయిశ్చరైజర్ లేదు.**

ప్చ్! చవకగా, తేలికగా దొరికే పెట్రోలియం జెల్లీ వల్ల ఉపయోగం లేకపోలేదు. అది చర్మంలోని తేమ ఆవిరై పోకుండా అడ్డుకుంటుంది. అంతకుమించి చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉండేందుకు.. అదనంగా తేమ దక్కేందుకు షియా బటర్ లాంటి పదార్థాలతో కూడిన మాయిశ్చరైజర్ వాడాలి.


**పెదాలు పగిలినప్పుడే లిప్ బామ్ వాడాలి.**

లేదు! చలి ఎక్కువగా ఉన్న సమయం నుంచే లిప్ బామ్ రాయడం మొదలుపెడితే, పెదాలు పగిలేంత సమస్య రానేరాదు. అప్పుడే అధరాలు.. పొడిగాలులను తట్టుకుని మృదువుగా, కాంతివంతంగా ఉంటాయి.

# అరబిక్ కాంతులు

ఇంటీరియర్ డిజైనింగ్ కొత్తపుంతలు తొక్కుతున్నది. రాజస్థానీ, ఎలిజబెత్ ఎరా, సంప్రదాయ.. ఇలా, అభిరుచిని బట్టి నచ్చిన గృహాలంకరణ పద్ధతిని ఎంచుకుంటున్నారు. తాజాగా, అరబ్ శైలి పట్ల చాలామంది ఆసక్తి చూపుతున్నారు. అందులోనూ దీపకాంతుల విషయంలో.. ఏరికోరి ఎంచుకుంటున్నారు. అరేబియన్ అలంకరణలో ఆర్భాటం ఉండదు. కానీ, తెలియని హుందాతనం తొంగిచూస్తుంది. కళాత్మకత కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. దీంతో ఇంటీరియర్ డిజైనర్లు దుబాయ్ నుంచి కూడా దిగుమతి చేసుకుంటున్నారు. సీలింగ్ ల్యాంప్‌లు, షాండిలియర్స్, టేబుల్ ల్యాంప్స్.. దేని అందం దానిదే. యాంటిక్ లాంతర్ల కోసమైతే ఎంతైనా వెచ్చించడానికి సిద్ధపడుతున్నారు.









# కొబ్బరితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

పచ్చి కొబ్బరి..! కొందరు ఈ పచ్చికొబ్బరిని చాలా ఇష్టంగా తింటారు. అల్పాహారాల్లో వేసుకునే చట్నీగా, తీపి వంటకంగా పచ్చికొబ్బరిని వినియోగిస్తుంటారు. అయితే కొంతమంది మాత్రం దగ్గు వస్తుందని, బరువు పెరుగుతామని, ఒంట్లో చెడు కొవ్వు పెరుగుతుందని భయంతో ఈ పచ్చి కొబ్బరిని దూరం పెడుతారు. మరె నిజంగానే పచ్చికొబ్బరితో ఆరోగ్య సమస్యలు వస్తాయా..? శరీరంలో చెడు కొవ్వు పేరుకపోతుందా..? అంటే.. ఆరోగ్య నిపుణులు కాదని చెబుతున్నారు. పైగా పచ్చి కొబ్బరిని తరచూ తగిన మోతాదులో తీసుకుంటే చాలా అనారోగ్య సమస్యలు దూరమవుతాయంటున్నారు. పచ్చి కొబ్బరి యాంటీ

**రోగ నిరోధక శక్తి వృద్ధి**

పచ్చి కొబ్బరిని తరచూ తింటూ ఉంటే శరీంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాంతో శరీరం వైరస్, బ్యాక్టీరియాలతో సమర్థంగా పోరాడుతుంది. ఇన్‌ఫెక్షన్‌ల బారినపడే ప్రమాదం తప్పుతుంది.

**మంచి కొలెస్ట్రాల్ పెంపు**

పచ్చి కొబ్బరిని తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దాంతో రక్తంలో ఎలాంటి మలినాలు ఏర్పడవు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

**జీర్ణశక్తికి ఊతం**

పచ్చి కొబ్బరిలో పీచు పదార్థం (ఫైబర్) ఎక్కువగా ఉంటుంది. కాబట్టి తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. దాంతో జీర్ణ సంబంధ సమస్యలు కూడా త్వరగా రావు. అలాగే మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది.

**మెదడు ఆరోగ్యం**

తరచూ పచ్చి కొబ్బరి తినడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. చురుగ్గా పని చేస్తుంది. అల్జీమర్స్ లాంటి తీవ్రమైన మతిమరుపు సమస్యలు రాకుండా ఉంటాయి.

**పిల్లల ఎదుగుదలకు**

